జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

## నిజామాబాద్

మంగళవారం 8 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా..

# ప్రభుత్వం కృషి

### -బోధన్, రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని బోధన్, రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి లు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిజామాబాద్ వ్యవ సాయ కమిటీ నూతన కార్య వర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



## ప్రజావాణికి

# 84 ఫిర్యాదులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.

## నాళేశ్వర్ ఘనంగా

# బతుకమ్మ సంబరాలు



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా

# బతుకమ్మ సంబరాలు

*ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:*

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాలలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నాం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావ్, అదనపు డి.సి.పి ( లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, పోలీస్ కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా
# బతుకమ్మ సంబరాలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాలలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావ్, అదనపు డి.సి.పి ( లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, పోలీస్ కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు
# ప్రతీక బతుకమ్మ పండగ

**.సాటాపూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.**





**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరన్నంటాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ అని తెలంగాణ ప్రజలు ప్రకృతితో మమేకమైయ్యే పండగ బతుకమ్మ అని ప్రకృతిని ఆరాధిస్తూ అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవంగా సాగే తెలంగాణ సంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే కమనీయ దృశ్యం బతుకమ్మ పండగ ఆడబిడ్డలను పుట్టింటికి చేర్చే పండగ బతుకమ్మ పండగ అని అనాదిగా వస్తున్న మన సంస్కృతిని పరిరక్షించుకొని భవిషత్ తరాలకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా డిజె పాటలు దాండియా ఆటలు మహిళల నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, మాజీ ఉప సర్పంచ్ కుర్మా సాయిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు కంఠం గంగారాం, నగేష్, సంతోష్, గంగా గౌడ్ ప్రేమ్ , గ్రామ పెద్దలు గంగాధర్ గౌడ్, నంద కుమార్, నితిన్, భూమేశ్ %స్త్ర% సాయిలు,మధు శ్రీకాంత్, అనీల్, గ్రామస్తులు యువకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని బోధన్, రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి లు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిజామాబాద్ వ్యవ సాయ కమిటీ నూతన కార్య వర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముప్ప గంగారెడ్డి, వైస్ చైర్మన్ గా జంగిటి రామచందర్ లు, పాలకవర్గ సభ్యులు నూతన కార్యవర్గం రాజలింగం, బాగా రెడ్డి, రాజన్న, మంగీత్య గంగారెడ్డి, దేవకర్ణ, పెంట ఇంద్రుడు, వెంకటేశ్వరరావు, రఘువీర్, మహమ్మద్ ఈస, నరేంద్ర కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి లు మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డబ్బులు రూ 8 కోట్ల రూపాయలు ఇతర జిల్లాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి, ఆ రూ. 8 కోట్లు వెనక్కి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెట్ లో రైతుల కోసం ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత 10 ఏళ్ల పాలనలో రైతుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం జరుగుతుందనిరైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని వారు వెల్లడించారు. రైతు బిడ్డను మార్కెట్ కమిటీ చైర్మన్ గా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గడ్డి అన్నారం తరువాత అతిపెద్ద మార్కెట్ కమిటీ నిజామాబాద్ మార్కెట్ అని అలాంటి కమిటీకి చైర్మన్ గా రూరల్ రైతు బిడ్డ కు అవకాశం ఇవ్వడం జరిగిందంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు. ముప్ప గంగారెడ్డి నాకు మంచి మిత్రుడని అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని,వర్షాకాలం పంట నుంచి సన్న బియ్యం 500 బొనస్ ఇస్తామని చెప్పామని చెప్పినట్లుగా ఇవ్వడం జరుగుతుందన్నారు.. దీంతో ఒక్కోరైతుకు 30 వేల ఎక్కువ ఆదాయం లభించనుందని అన్నారు. డిజిటల్ కార్డ్ ద్వారా రేషన్ ఎక్కడైనా తీసుకునేటట్లు ఏర్పాట్లు చేశామని, ఏఐ ని ఉపయోగించి డిజిటల్ కార్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 31 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అని అన్నారు. నిన్న ప్రధాన మంత్రి రైతులకు రుణ మాఫీ చేయలేదని విమర్శించడం సరికాదని ఒక్కసారి వివరాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఒక నెల ఆలస్యం కావచ్చు కానీ తప్పకుండా రుణ మాఫీ జరిగి తీరుతుందన్నారు. రూరల్ లో 3500 ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకై సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మార్కెట్ కు వచ్చే రైతుల కోసం మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేయనున్న మన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ..నాకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. నా పై నమ్మకం తో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని రైతుల పక్షాన నిలుస్తూ అహర్నిశలు కష్టపడి పని చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం రూరల్ ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపెడతామని అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని భావించి రైతు బిడ్డనైన నాకు రైతు భాదలు తెలిసిన నాకు చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మార్కెట్ కు వచ్చే రైతుల కోసం ఎమ్మెల్యే ల సహకారంతో భోజనాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి,నగర మేయర్ నీతూకిరణ్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, నగేష్ రెడ్డి, భక్తవత్సలం, వైశాక్షి సంతోష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా నిజామాబాద్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుదీరనున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రోడ్డు నుండి ప్రారంభమై మార్కెట్ కమిటీ వరకు కొనసాగింది. బాణాసంచా కాలుస్తూ నృత్యాలతో ర్యాలీ ని నిర్వహించారు. అనంతరం చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులను మార్కెట్ కమిటీ సిబ్బందితోపాటు నాయకులు, అభిమానులు సన్మానించారు.

# ప్రజావాణికి 84 ఫిర్యాదులు





సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# నాళేశ్వర్ ఘనంగా బతుకమ్మ సంబరాలు

*ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో*

**నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో గ్రామాబివృద్ది కమిటి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలంతా బతుకమ్మను పేర్చి,డప్పు బాజాలతో,ఎదుర్కొని కోలాటలతో,ఆనందంగా బతుకమ్మ పండుగ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామబివృద్ది కమిటి సభ్యులు,శ్యామ్,రాజు నవిన్,సాయినాథ్, లక్ష్మణ్,రాములు రాజేందర్,ఆక్లేష్,సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచ్ సరీన్,నర్సింగ్ రావు,గ్రామస్థులు రమేష్,గణేష్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.**







## దుబాయ్ బతుకమ్మ ఉత్సవాలలో నాలేశ్వర్ వాసికి

# ఉత్తమ అవార్డ్.






**ప్రజాజ్యోతి బోధన్ ప్రతినిధి :**
నవీపేట్ : జనతా ఎక్స్ ప్రెస్ కార్గో ను ఏర్పరచి దుబాయ్ లో తెలంగాణ వారికి తక్కువ ధరలలో సేవలు అందించడమే కాకుండా దుబాయ్ లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను, బతుకమ్మ పండుగ విశిష్టతను చాటి చెప్పిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నవీపేట్ మండలం నాలేశ్వర్ గ్రామానికి చెందిన ధౌనెల్లి చింటూ కు ఐపీఎఫ్ సంస్థ ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలలో ఉత్తమ సేవా సంస్థ అవార్డ్ అందించారు. సోమవారం నాడు నిర్వహించిన వేడుకలలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. తమ గ్రామానికి చెందిన చింటూ అవార్డ్ అందుకోవడం పై బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, గ్రామ అభివృద్ధి కమిటీ, యువకులు ఆనందం వ్యక్తం చేశారు.

## గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మారయ్య గౌడ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో...**
గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిజామాబాద్ కు చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎం. మారయ్యగౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు అదివారం హైదరాబాద్ లోని నీర కేఫ్ లో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో గోపా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పనిచేస్తున్న ఎస్ఎస్ఆర్ విద్య సంస్థల చైర్మెన్ డాక్టర్ మారయ్య గౌడ్ ను రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియామకం చేశారు. మారయ్య గౌడ్ నిజామాబాద్ జిల్లా గోపా సంఘం ను బలోపేతం చేయడానికి విశేష సేవలు అందించిన విషయాన్ని రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో గుర్తు చేసి ఉపాధ్యక్షునిగా నియమించారు. మారయ్య గౌడ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు నియామకం పట్ల జిల్లా లోని గౌడ్ ఆఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు,గౌడ యువజన సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నారు

